RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 బుధవారం17 జులై2024 పేజీలు : 6

Digital Edition

## ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు

మన సాక్షి గొంతుక డెస్క్

ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు బిల్లుకు ఏపీ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. వెలగపూడి సచివాలయంలో మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన



మంత్రులు ఈ భేటీలో పాల్గొన్నారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ కేబినెట్ భేటీలో అనేక కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర పడింది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు బిల్లుతో పాటు కొత్త ఇసుక విధానానికి కెబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో కొత్త ఇసుక పాలసీపై ప్రభుత్వం త్వరలో విధి విధానాలను రూపొందించనుంది. ఇంకా పౌర సరఫరాల శాఖ రూ. 2 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారెంటీ ఇచ్చేందుకు సైతం మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం ఎన్సీడీసీ నుంచి రూ. 3200 కోట్ల రుణానికి వ్యవసాయ సహకార కార్పోరేషన్ కు ప్రభుత్వ గ్యారెంటికి కెబినెట్ ఆమోదం తెలిపింది.

## ప్రొటోకాల్ ఉల్లంఘిస్తున్నారు

### స్పీకర్ కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు

మన సాక్షి గొంతుక డెస్క్



రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నచోట అధికారులు ప్రొటోకాల్ పాటించటం లేదని, శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రభుత్వ కార్యక్రమాలకు ఏ హెూదాలో ఆహ్వానిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్రావు, పద్మారావు, సునీతాలక్ష్మారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్రెడ్డి, ఎమ్మెల్యేలు మంగళవారం అసెంబ్లీలో స్పీకర్కు ఫిర్యాదు చేశారు.తమ నియోజకవర్గాల్లో అధికారులు యథేచ్ఛగా ప్రొటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని, కల్యాణలక్ష్మి, బోనాల చెక్కులను ఎలాంటి హెూదా లేనివాళ్లతో పంపిణీ చేస్తున్నారని, తమకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వెల్లడించారు. ఇలా అయితే ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులను అసెంబ్లీ సమావేశాలకు అనుమతించాలని స్పీకర్కు సూచించారు. లేకుంటే నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల కు ప్రొటోకాల్ పాటించేలా స్పష్టమైన ఆదేశా లు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా పద్మారావు, సునీతాలక్ష్మారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, మాణిక్రావు తదితరులు విడివిడిగా స్పీకర్కు ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అడిగితే ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాడి కౌశిక్లపై కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ను కలిసిన అనంతరం అసెంబ్లీ మీడియాపాయింట్ వద్ద మాజీ మంత్రి పద్మారావు మాట్లాడుతూ.. ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులకు అధికారిక ఆహ్వానాలు, ప్రభుత్వ కార్యక్రమా ల్లో పాల్గొంటున్నారని తెలిపారు.ఇలాగే ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరిగితే కోర్టులను ఆశ్రయిస్తామని ప్రకటించారు. సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులకే ప్రభుత్వ అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు

## ముస్లిం సోదరులకు మొహర్రం, శుభాకాంక్షలు



మన సాక్షి గొంతుక డెస్క్

ముస్లిం సోదరులు పాటించే మొహర్రంత్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక అని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి పేర్కొన్నారు. నేడు మొహర్రం సందర్భంగా ముస్లింలకు వైఎస్ జగన్ సందేశం విడుదల చేశారు.

'ముస్లిం సోదరులు పాటించే మొహర్రం.. త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక. మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి మొహర్రం ప్రతీక. ఇస్లామిక్ క్యాలెండర్లో మొదటి నెల కూడా మొహర్రమే. ఈ పవిత్ర సంతాప దినాలు రాష్ట్రంలో మత సామరస్యానికి, సమైక్యతకు ప్రతిబింబంలా నిలుస్తాయి' అని వైఎస్ జగన్ తెలిపారు.

## పాస్ బుక్ ఆధారంగానే 2 లక్షల రుణమాఫీ

మన సాక్షి గొంతుక డెస్క్:

తెలంగాణలో రైతు రుణమాఫీకి రేషన్ కార్డుతప్పనిసరి అనే నిబంధనపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి స్పష్టత ఇచ్చారు. కలెక్టర్లతో ఇవాళ సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీ వర్తిస్తుందని పేర్కొన్నారు. అయితే కేవలం రైతు కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్కార్డు నిబంధన అని తెలిపారు.ఇదిలా ఉంటే.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం గ్నుడ్యూస్ చెప్పింది. రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలిపింది. ఈ నెల 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆరోజు సాయంత్రం లోగా రైతుల రుణఖాతాల్లో డబ్బులు జమ చేయాలని భావిస్తోంది.చెప్పింది. రుణమాఫి ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలిపింది. ఈ నెల 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆరోజు సాయంత్రం లోగా రైతుల రుణఖాతాల్లో డబ్బులు జమ చేయాలని భావిస్తోంది.అదే రోజు.. రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులో సంబురాలు నిర్వహించాలని, వీటికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలని సీఎం రేవంత్ సూచించారు. మరోవైపు.. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్లపైనా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.





## ఆగస్టు 15 నుంచిఏపీ లో ఆర్టీసీ బస్సుల్లోఉచితప్రయాణం

మన సాక్షి గొంతుక డెస్క్

ఏపీ ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పింది. ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారికంగా వెల్లడించారు. అమరావతిలో ఆయన మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ, ఉచిత బస్సు ప్రయాణ పథకం విధి విధానాలను త్వరలో ప్రకటిస్తామని ఆయన చెప్పారు.ఇది ఇలా ఉండగా, ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి



అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే ఉచిత బస్సు పథకంపై కీలక ప్రకటన వెల్లడైంది. దీంతో ఎప్పుడు అమల్లోకి వస్తుందా అని ఎదురుచూస్తున్న మహిళలకు శుభవార్త రానే వచ్చేసింది.

## తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ

మన సాక్షి గొంతుక డెస్క్



రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దని ఆరోగ్యశ్రీపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేడు కలెక్టర్లతో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని తెలిపారు. రాష్ట్రంలో ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందన్నారు. ఇందుకు సంబంధించి అధ్యయనం చేసి కొత్త జీవో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు.ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు పారితోషికం ఎక్కువ అందించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్ కు ఒక సీరియల్ నెంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్స్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చూడాలని తెలిపారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

మన సాక్షి గొంతుక డెస్క్

రైతుల రుణ మాఫీ విషయంలో తాను మాటకు కట్టుబడి ఉంటానని, ముందు పేర్కొన్నట్లుగా రైతన్నలకు రుణ మాఫీ చేసినట్లయితే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని తేల్చి చెప్పారు మాజీ మంత్రి హరీశ్ రావు.. నేడు ఆయన హైదరాబాద్ లో విలేఖరులతో మాట్లాడుతూ, ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రైతు రుణ మాఫీ మార్గదర్శకాలలో రేషన్ కార్డుల ఉన్న వారికే రుణమాఫీ చేస్తామనడం సబబు కాదన్నారు. రైతు లందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, అలాంటప్పుడు రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.



పాస్ బుక్లను ప్రామాణికంగా తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. గతంలో ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. మాటలకు, చేతలకు ఈ ప్రభుత్వానికి పొంతన లేదని... రుణమాఫీ చేయకపోతే తాము రైతుల తరపున ఆందోళన చేస్తామని, అసెంబ్లీ సమావేశాల్లో నిలదీస్తామని హెచ్చరించారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ ఉప్పల వెంకటేష్....

**ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ ఉప్పల వెంకటేష్,తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్**



**మన సాక్షి గొంతుక /జులై 16/రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కల్వకోలు భాస్కరయ్య మృతి చెందిన విషయాన్ని ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000/- సహాయము అందజేశారు మరియు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ 2000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్, మోహన్ రెడ్డి, మీసాల మధు,పసుల మల్లేష్, పబ్బతి మల్లేష్, మీసాల మహేష్, లక్ష్మయ్య, మల్లయ్య, పెంటయ్య ,శ్రీను,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షల రూపాయలు-

**అర్హులైన నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు అంబేద్కర్ అభయాస్త పథకాన్ని అమలు చేయాలి**

**తెలంగాణ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంగారికి వినతి పత్రం అందజేసిన-**

**తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ టీఎస్ఎస్ఓ) వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీ నివాస్**

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

హైదరాబాద్ దామోదరం సంజీవయ్య భవన్ ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులు అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ఉపాధి కల్పించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షల రూపాయలు, అర్హులైన నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు అంబేద్కర్ అభయాస్త పథకాన్ని అమలు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ త్వరలోనే ఈ పథకాన్ని అమలు చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకుడు కర్రే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు



# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన జంగిటి విద్యనాథ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి / బచ్చన్నపేట మండలం

జనగామ డిసిసి జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ మండల కేంద్రంలో పలు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్నారు. నారాయణపూర్ గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతంతో మృతి చెందిన జంగిటీ స్వామీ కుటుంబం నిరుపేద కుటుంబమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ కు మాజీ సర్పంచ్ మాసాపేట రవీందర్ రెడ్డి , నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటీ నరేష్, సమాచారం తెలియజేయడంతో అప్పటికప్పుడు వెంటనే 5000 ఆర్థిక సాయం, వారి ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు . 50 కిలోల సన్న బియ్యాన్ని అందజేసిన నారాయణపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు వీలైనంత త్వరగా విద్యుత్ కార్యాలయం నుండి నష్ట పరిహారం అందేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పరిదె శ్రీనివాస్ మాజీ సర్పంచ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి మరియు నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటీ నరేష్, ఉపాధ్యక్షులు ఉపచారీ, పిఎసిఎస్ డైరెక్టర్ రాములు, పరంకుర్త రావు, యూత్ అధ్యక్షులు బంద్రు కరుణాకర్, సిద్దులు, మురళీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలను గుర్తించిన నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.





జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, హేమంత్, వాస్విక్ ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలొ,పాఠశాలల్లో, ఆసుపత్రులల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలు, పేదలకి అందిస్తున్న సాయం, పేదింటి ఆడబిడ్డలకి పుస్తె మట్టెలు అందజేత, రక్తదాన, అన్నదానం, పేదింటి బిడ్డలకి ఉచిత విద్యని అందివ్వడం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతో మందికి వైద్యం ఫౌండేషన్ ద్వారా అందించామని, అనాధ వృద్ధ ఆశ్రమలకి చేస్తున్న సేవా తదితర కార్యక్రమాలను గుర్తించిన ఢిల్లీకి చెందిన నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ వారు ,ఇన్స్పైరింగ్ యూత్ అఫ్ ఇండియా అవార్డ్స్ అందజేసేందుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ఈ అవార్డులకి ఎంపిక చేసినందుకు ఆనందంగా ఉందని అని ఫౌండేషన్ నిర్వాహకులు అన్నారు.

# మతసామరస్యానికి మొహరం ప్రతీక

మన సాక్షిగొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంమొహరం పండుగ మత సమరస్యానికి ప్రతిక అని కులమతాలకు అతీతంగా 10 రోజులపాటు హిందూ ముస్లింలు కలిసి ఘనంగా జరుపుకునే పండుగ మొహరం అని వి ఎస్ ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి మొహరం గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డబోయిన అశోక్ అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొహరం పండుగ మొదటి రోజు నుండి పది రోజులపాటు గ్రామంలోని పీరీలతో ప్రతి ఇంటింటికి వెళ్లి పిరిలతో ఊరేగింపుగా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, గ్రామస్తులందరూ సాయంత్రం వేళ మసీద్ వద్దకు వచ్చేసి ఒసేయ్ దుల అంటూ ఆల్వా ఆటలాడుతూ చిన్న పెద్ద అందరూ కలిసిమెలిసి ఇట్టి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ముజావర్ ఎండి అన్వర్, కమిటీ సభ్యులు రెడ్డబోయిన సత్తయ్య, ముశిని శ్రీనివాస్, కోనేటి రాములు, మదర్, రెడ్డబోయిన సహదేవ్, ఆలేటి సిద్ధిరాములు ,గుట్టల సిద్ధులు ,తమ్ముడి బాబు ,రెడ్డెం గోవర్ధన్, శ్రీరాముల, హరి, రెడ్డబోయిన నరసింహులు, ఆలేటి భాను, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మున్సిపాలిటీలో వన మహోత్సవం కార్యక్రమం

మన సాక్షి గొంతుక, జులై 16. (చెన్నూర్)

మంచిర్యాల జిల్లా లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మందమర్రి మున్సిపాలిటీ లోని 19వ వార్డు విద్యానగర్. ఏరియాలో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. మందమర్రి మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవలసిందిగా కోరుతూ "వృక్షో రక్షితి రక్షితః" అని నినదించారు. మరియు మొక్కల సంరక్షణ బాధ్యతను కూడా చేపట్టవలసిందిగా కోరడమైనది.ఇట్టి కార్యక్రమంలో 19 వ వార్డు ప్రజలు, ప్రజా ప్రతినిధులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదుపరి విలేజ్ మందమర్రి కి వెళ్లే రోడ్డులో గల మినీ ట్యాంక్ బండ్ మీద మున్సిపల్ సిబ్బంది చే ప్రత్యేకంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు.తో పాటు మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సుమతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి. ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ ఎండి. సోహలుద్దీన్, వాడు ఆఫీసర్లు కే. రాజన్న, దుర్గం శ్రీనివాస్, దుర్గం దుర్గాప్రసాద్, బిల్ కలెక్టర్లు ఏ. లక్ష్మీనారాయణ, డి చంద్రశేఖర్, ఇన్చార్జి మెప్మా టిఎంసి ఏనుగు రఘురాం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం. గోపికృష్ణ, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ. శిరీష్, ఎం.ఐ.ఎస్ ఆపరేటర్ ఈ కుమార్. మరియు మున్సిపల్ సిబ్బంది. ఎస్. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్

## రాష్ట్ర కన్వీనర్ గా ఆకారం రమేష్

మన సాక్షి గొంతుక, జూలై 16. (చెన్నూర్)

చెన్నూర్ నియోజకవర్గంలోని మందమర్రి పట్టణానికి చెందిన ఆకారం రమేష్ ని కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్ రాష్ట్ర కన్వీనర్ గా రాష్ట్ర ఎస్.సి సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది, చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఈ నియామక పత్రాన్ని ఆకారం రమేష్ కి అందచేయడం జరిగింది. రమేష్ గత 20 సంవత్సరాల నుండి ఎన్.ఎస్.యూ.ఐ పట్టణ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయిలో చురుగ్గా పని చేసారు, అతని సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం రాష్ట్ర ఎస్.సి సెల్ కన్వినర్ బాధ్యత ను అప్పగించింది ఈ సందర్భంగా ఆకారం రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం ఎల్లపుడు కృషి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, స్థానిక ఎమ్మెల్యే మరియు ఎంపీ గార్ల సహకారం తో దళితుల ఉన్నతికై తన వంతు కృషి చేస్తానని ఆకారం రమేష్ ఆన్నారు. నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కి, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా పిరిల ఊరేగింపు

మన సాక్షిగొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.




జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంమొహరం పండుగ మత సమరస్యానికి ప్రతిక అని కులమతాలకు అతీతంగా 10 రోజులపాటు హిందూ ముస్లింలు కలిసి ఘనంగా జరుపుకునే పండుగ మొహరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జంగిలి సాయిబాబా అన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బండ నాగారం గ్రామంలోమొహరం పండుగ మొదటి రోజు నుండి పది రోజులపాటు గ్రామంలోని పీరీలతో ప్రతి ఇంటింటికి వెళ్లి పిరిలతో ఊరేగింపుగా ఉత్సవాలు నిర్వహించడం జరిగిందనిఅన్నారు, గ్రామస్తులందరూ ఒసేయ్ దుల అంటూ ఆల్వా ఆటలాడుతూ చిన్న పెద్ద అందరూ కలిసిమెలిసి ఇట్టి ఉత్సవాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో దామెర సురేష్, గౌరారం పాండు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రాణాలతో పోరాడుతున్న పసివాడి ప్రాణం....

**మోహన్ నాయక్ కుమారుడిని ఆదుకోండి తీన్మార్ మల్లన్నను కోరిన ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్**

**జాతీయ కోశాధికారి ప్రజకవి భట్టు వెంకన్న**

**మన సాక్షి గొంతుక/ మేడ్చల్ / తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్..**

మేడ్చల్ సైదోని గడ్డ తండ కు చెందిన మోహన్ నాయక్ జ్యోతి దంపతులకు 13 సంవత్సరాల అబ్బాయి శ్రీశాంత్ జాండిస్ కారణం బంజారా హిల్స్ రోడ్ నంబర్ 2లో గల రెయిన్బో హాస్పిటల్ లో గత నాలుగు నెలల క్రితం 10 లక్షలకే నయం చేస్తామని చేర్చుకొని దాదాపుగా కోటి ఇరవై లక్షలు దోపిడీ చేశారు ప్రస్తుతం బాబు పరిస్థితి విష మించిపోతున్నాదని మళ్ళీ రోజుకు యాభై వేలు ఇస్తేనే వైద్య చికిత్స లు చేస్తామని గిరిజన కుటుంబానికి వేధింపులు గురిచేస్తున్నారని గిరిజన నేత వెంకన్న తో తల్లి తండ్రులు తమ ఆవేదన ను తెలియ జేయగా వెంకన్న వెంటనే తీన్మార్ మల్లన్న టైమ్ క్యూ న్యూ స్ కుద్బుల్లాపూర్ టీమ్ సలహా దారులు శ్రీ గోపాల్ యాదవ్ గారిని సంప్రదించగ వారు స్వయంగా హాస్పిటల్ కు సందర్శించి హాస్పిటల్ వారి దూరగతాలను శ్రీ యం యల్ సి తీన్మార్ మల్లన్న గారి దృష్టికి తీసుకొచ్చారు తీన్మార్ మల్లన్న హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి నిరుపేదల పట్ల ఇట్లాంటి దుశ్చర్యలు చేయకూడదని ఇంతవరకు దోపిడీ చేసింది చాలని ట్రీట్ మెంట్ సరిగ్గ చేయాలనీ వారి దగ్గర నుంచి ఒక రూపాయి కూడా తీసుకోకూడదని హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడినారు అదేవిధంగా ఏ నిరుపేద కుటుంబానికి ఆదుకోవాలని క్యూ న్యూస్ లైవ్ లో దాతలు ఎవరైనా ఉంటే వీరికి సహకరించాలని సూచించారు ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి మల్లన్న సేవలను కొనియాడారు నిజమైన సేవకుడు మల్లన్న లాగే ఉంటాడని బడుగు బలహీన పేదసాద వర్గాలకు ఆదుకునే నిజమైన సేవకుడని వెంకన్న కొనియాడారు ఈ కార్యక్రమంలో సహకరించిన గోపాల్ యాదవ్ గారికి దేవేందర్ గారికి వెంకట్ రెడ్డి గారికి మేనం శ్యామ్ గారికి సుదర్శన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించాలని ఈ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తరుపున వెంకన్న అన్నారు.






# అమ్మ మాట అంగన్వాడి బాట.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జజనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్ని గ్రామంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట అని నినాదంతో పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులను అంగన్వాడి పాఠశాలలో చేర్పించాలని చదివే వాళ్లకు బంగారు భవిష్యత్తు అని కొని ఆడారు కాబట్టి ప్రతి ఒక్కరూ పిల్లల్ని బడిలో ఉండేటట్టు చూడాలని అలాగే రెండున్నర ఏళ్ళు దాటిన చిన్నారులను గుర్తించి పూర్వ ప్రాథమిక విద్య అంగన్వాడి కేంద్రాలలో బోధన పద్ధతిలో పాఠశాల విద్యకు సమాయత్తం చేయడం తదితర అంశాల పైన తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతోపాటు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు కాబట్టి ప్రతి పిల్లాడు భవిష్యత్తు ప్రతి తల్లిదండ్రుల చేతుల్లో ఉంటుందని విద్యార్థుల మీద దృష్టి సాధించి పెట్టాలన్నారు ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను కల్పించడం కోసం ఆలోచనలో ఉందని గుర్తు చేశారు కాబట్టి విద్యార్థులను ప్రీ ప్రైమరీ స్కూల్లలో పంపిస్తే అలవాటు పడతారని అన్నారు విద్యార్థులకు తొలిమెట్టు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత పద్మావతి అంగన్వాడీ టీచర్స్ మినాలాపురం ఉషారాణి భోగ విజయ అంబాల పద్మ ఆయాలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.



# సఖి కేంద్రంలో వివిధ శాఖల సమన్వయ సమావేశం



మన సాక్షి గొంతుక ప్రతినిధి

జనగామ జిల్లాలోని సఖి కేంద్రం నందు మహిళ శిశు సంక్షేమ శాఖ మరియు మహిళా సాధికారత కేంద్ర జనగామ జిల్లా ఆధ్వర్యంలో వివిధ శాఖల (బాలల పరిరక్షణ విభాగం,పోలీస్ శాఖ,న్యాయశాఖ, సఖి కేంద్రం) సభ్యులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి డి.డబ్ల్యూ.ఓ జె.జయంతి ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు కల్పిస్తున్నటువంటి పథకాలు బేటి బచావో బేటి పడావో పథకం ద్వారా ఆడపిల్లలకు భద్రత సంరక్షణ పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడము అత్యవసర పరిస్థితిలలో మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181 చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్, ఉమెన్ ఎస్సై శ్వేత,అడ్వకేట్ స్వప్న, సఖి సెంటర్ అడ్మిన్ రేణుక, డిహెచ్ఈ డబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ పవిత్ర,కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మోహరం పండుగ శుభాకాంక్షలు

మన సాక్షి గొంతుక/న్యూస్ మెదక్ ప్రతినిధి

మొహర్రం పండుగ త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహరం పండుగ ప్రత్యేకతని అన్నారు. మానవజాతి త్యాగం ఎంతో గొప్పదని మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవటమే ఈ పండుగ యొక్క ప్రత్యేకతని కలెక్టర్ పేర్కొన్నారు.



# బిఆర్ఎస్ సీనియర్ నేత జూపల్లి శ్రీనివాస్ వారి అమ్మ గారి మృతి...

**శోకసంద్రంలో కుటుంబ సభ్యులు..**

**మన సాక్షి గొంతుక / మల్కాజ్గిరి / తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్...**

బిఆర్ఎస్ సీనియర్ నేత ట్రేడ్ యూనియన్ సెల్ ప్రెసిడెంట్ జూపల్లి శ్రీనివాస్ గారి అమ్మగారు జూపల్లి లక్ష్మి స్వర్గస్తులైనారు. వారి మృతి పట్ల పలువురు ప్రముఖులు బిఆర్ఎస్ నేతలు సంతాపం వ్యక్తం చేశారు. శోకసంద్రం ఉన్న కుటుంబాన్ని ఓదార్చి వారికి మనోధైర్యం కలిగేలా పలుగురు ప్రగాఢ సానుభూతి తెలిపారు..

